The Most Sensational Telugu Daily in Andhra Pradesh

కాకతీయ

# ఉన్నత ప్రమాణాలతో బెలారూస్ విశ్వవిద్యాలయంలో వైద్య విద్య




విజయవాడ,జులై 28(కాకతీయ) అత్యున్నత విద్యా ప్రమాణాలతో యూరప్ లోని బెలారూస్ విశ్వవిద్యాలయంలో వైద్య విద్యను మధ్య తరగతి విద్యార్థులకు అందుబాటులో ఉండే ఫీజులతో అందిస్తున్నట్లు విశ్వవిద్యాలయ వైస్ డీన్ అలీనా బెలియకోవా తెలిపారు.బందరు రోడ్డులోని హెూటల్ గేట్‌వేలో సోమవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ 1934వ సంవత్సరంలో స్థాపించిన ఈ విశ్వవిద్యాలయంలో ఇంగ్లీషు మీడియంలో వైద్యవిద్య బోధన చేస్తూ మధ్యతరగతి విధ్యార్థులనును డాక్టర్‌లుగాతీర్చిదిద్ది తమ ప్రత్యేకతను చాటుకుంటుందన్నారు.ప్రభుత్వం నుండి పూర్తి స్థాయిలో ఆర్థిక సహాయం, సకల సదుపాయాలు లభించడం వలన ఆధునిక వైద్య పరికరాలు, లేబరేటరీలు, హాస్పటల్ కలిగివుండి వైద్య రంగంలో నిపుణులైన వైద్యులను తమ సంస్థ ప్రజలకు అందిస్తోందని తెలిపారు.బెలారస్ యూరప్ దేశం కావడంవలన యూరోపియన్ డిగ్రీ, యూరోపియన్ స్టాండర్డులో విద్యాబోధన కలిగి ఉండి ఇక్కడ చదివే విద్యార్థులకు యూరప్‌లోనే ఉద్యోగ అవకాశాలు, పైచదువులు చదివే అవకాశాలు మెండుగా ఉన్నాయన్నారు.భద్రత విషయంలోనూ, విదేశీ విద్యార్థుల వసతి సౌకర్యాల విషయంలో యూనివర్శిటిలో సంతృప్తికర వాతావరణముందని పేర్కొన్నారు.మధ్య తరగతి ఆదాయ వర్గాలకు అందుబాటులో ఉండే విధంగా సెమిస్టర్ పరంగా రూ.1.20 లక్షలు, సంవత్సరంలోని రెండు సెమిస్టర్లకు చెల్లించాలన్నారు. మెడికో అబ్రాడ్ సంస్థ నిర్వాహకులు ఎస్.వరుణ్ మాట్లాడుతూ హైదరాబాద్ కేంద్రంగా పనిచేసే తమ సంస్థ చైనా, బెలారుస్, రొమేనియాలలో అనేక విశ్వవిద్యాలయాలకు ప్రతినిధిగా ఉంటూ గడచిన 12 సంవత్సరాల కాలంలో 2 వేలమందికి పైగా విద్యార్థులను వైద్య విద్యను చదవడానికి విదేశాలకు పంపించిందన్నారు.బెలారూస్ వైద్య విశ్వవిద్యాలయంలో డిగ్రీ పూర్తి చేసిన మెడికో అబ్రాడ్ విద్యార్థులు 2009 తరువాత నుండి ఇండియాకు తిరిగివచ్చి, యం.సి.ఐ స్క్రీనింగ్ టెస్ట్ పూర్తి చేసుకొని ఇక్కడి ప్రభుత్వ, కార్పొరేట్ ఆసుపత్రులలో ఉద్యోగాలు చేస్తున్నారని తెలిపారు.అడ్మిషన్ల ప్రక్రియ నిర్వహణలో మెడికో అబ్రాడ్ సంస్థ ఐ.ఎస్.ఓ 9001;2008 సర్టిఫికేషన్ పొందిందన్నారు.యూనివర్శిటిల ద్వారా నేరుగా అర్హత కలిగి ఉండడం,క్యాంపస్ వద్ద కేటరర్ ద్వారా తగిన సహాయంచేయడం, యం.ఐ.సి స్క్రీనింగ్ పరీక్ష, యు.ఎస్.యం.ఎల్.ఇ కోసం తయారుకావడానికి విద్యార్థులకు మెటీరియల్ అందిస్తున్నామన్నారు.'గైడ్ లైన్స్ ఫర్ సెల్ఫ్ స్టడీ" అనే ఇ-క్లాస్, ఇ-బుక్ వంటి హ్యాండ్ బుక్స్ తమ విద్యార్థులకు అందించి మెడికో అబ్రాడ్ సంస్థ తమ విశిష్టతను చాటుకుంటోందన్నారు.ఆ వైద్య విద్యను అభ్యశించడానికి ఇంటర్‌మీడియట్ బై.పి.సి విభాగంలో(బోటనీ,జువాలజీ,కెమిస్ట్రీ) 50 శాతం మార్కులతో ఉత్తీర్ణత సాధించాలన్నారు.ఇతర వివరాకు 99591 14545, 93910 15407 నంబర్లలో సంప్రదిందచాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మెడికో అబ్రాడ్ సంస్థ సి.ఇ.ఓ తదితరులు పాల్గొన్నారు.